సాక్షి
విశాఖపట్నం
శనివారం । 9 । సెప్టెంబర్ । 2023



'ఉట్టి'పడిన ఉత్సవం
సింహగిరిపై జరుగుతున్న శ్రీకష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రారం ఉట్ల సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. IIలో



రైల్వేస్టేషన్‌లో తనిఖీలు
రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ నాయుడు నేతృత్వంలో పలు బృందాలు నిరంతరం తనిఖీలు చేపడుతున్నాయి. IIలో



వైభవంగా వరలక్ష్మీవ్రతం
కనకమహాలక్ష్మి దేవస్థానంలో లక్ష్మీ పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజలో 259 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. IIలో

న్యూస్‌రీల్

గవర్నర్‌కు ఘన స్వాగతం



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న మేయర్ హరి వెంకట కుమారి

గోపాలపట్నం : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం విశాఖ చేరుకున్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జేసీ విశ్వనాథన్, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డీఐజీ ఎస్.హరికృష్ణ, ఏడీసీపీ విద్యాసాగర్ నాయుడు, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి గవర్నర్ నేరుగా పోర్టు అతిథి గృహానికి వెళ్లారు.

గృహిణులకు స్పోకెన్ ఇంగ్లిష్‌లో ఉచిత శిక్షణ

సీతంపేట: గృహిణులకు స్పోకెన్ ఇంగ్లిష్‌లో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు గృహిణి స్పోకెన్ ఇంగ్లిష్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకుడు డి.మనోహర్ తెలిపారు. రామా టాకీస్ సమీపంలో కెనరా బ్యాంకు ఎదురుగా, శ్రీకృష్ణాట్రావెల్స్ మేడ మీద ఉన్న సంస్థ కార్యాలయంలో ఈ నెల 13 నుంచి నవంబరు 13 వరకు ఉచిత శిక్షణ ఉంటుందని, ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణ కోసం ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని, ఆసక్తి గల గృహిణులు ఇన్‌స్టిట్యూట్‌కు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 80193 88999 ఫోన్ నంబరుకు సంప్రదించాలన్నారు.

నేడు ఆరు జిల్లాల ఎండోమెంట్ అధికారుల సమావేశం

మహారాణిపేట: దేవదాయ శాఖకు చెందిన ఆరు జిల్లాల సహాయ కమిషనర్లు (ఏసీ) సమావేశం శనివారం టర్నర్ సత్రం ఆవరణలోని ఉప కమిషనర్ (డీసీ) కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ హాజరుకానున్నారు. శనివారం ఉదయం 10.30 గంటలకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్లు హాజరుకానున్నారు. దేవాలయ భూములు, లీజులు, ఇతర సమస్యలపై సమీక్షించనున్నారు. ఈ సమావేశానికి దేవదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ వి.సురేష్‌బాబు, ఉప కమిషనర్ ఎస్.సుజాత కూడా హాజరుకానున్నారు.

యుద్ధ కళలపై ఆసక్తిని పెంచాలి



ట్రోఫీ, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సుమన్ తదితరులు


గాజువాక : యుద్ధ కళలపట్ల ప్రతి ఒక్కరిలోను ఆసక్తిని పెంచాలని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. ఏపీ కెన్యూర్యూ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న గాజువాకలో నిర్వహించనున్న 15వ ఏపీ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల ట్రోఫీని, పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం అందరూ కరాటే నేర్చుకోవాలన్నారు. పోటీల నిర్వాహకుడు, నేషనల్ కోచ్ కోరాడ సుమన్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు డి.మోదినాయుడు, పి.ధనుంజయ్, శివప్రసాద్, కె.ఉమామహేష్, ఎంకేటి ట్రాన్స్‌పోర్టు యజమాని బొడ్డేటి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'కిరండూల్' రద్దు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్, గోరాపూర్–అరకు–సిమిలిగుడ స్టేషన్‌ల పరిధిలో చేపట్టిన భద్రతాపరమైన ఆధునికీకరణ పనుల నిమిత్తం విశాఖ–కిరండూల్–విశాఖ పాసింజర్ స్పెషల్ రైళ్లు రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఏకే త్రిపాఠి తెలిపారు. ఆదివారం విశాఖలో బయల్దేరాల్సిన విశాఖ–కిరండూల్ (08551) పాసింజర్ స్పెషల్ రద్దు చేశారు. తిరుగు ప్రయాణంలో కిరండూల్‌లో 11న బయల్దేరవలసిన కిరండూల్–విశాఖ (08552) పాసింజర్ స్పెషల్ రద్దు చేశామన్నారు.

జాతీయ సదస్సుల సందడి

- ఈ నెల 12 వరకూ నేషనల్ కాన్ఫరెన్స్‌లకు ఆతిథ్యం
- విశాఖకు చేరుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు
- నగరానికి చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- నేడు, రేపు సమాచార కమిషనర్ల సదస్సు
- నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం
- 11 నుంచి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జైళ్ల శాఖ సదస్సు



సాక్షి, విశాఖపట్నం : పరిపాలన రాజధానిగా కాబోతున్న నేపథ్యంలో వైజాగ్.. ఓ బ్రాండ్ సిటీగా మారింది. దేశానికి ఆర్థిక కోట.. విశాఖలోనే కీలక సదస్సులు నిర్వహించేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖలు ఆసక్తి చూపుతున్నాయి. శనివారం నుంచి ఈ నెల 12 వరకూ జాతీయ సదస్సులకు నగరం వేదికగా మారుతోంది. ఈ సదస్సుల్లో పాల్గొనేందుకు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారుల రాకతో మహానగరంలో సందడి వాతావరణం నెలకొంది. 5 రోజుల పర్యటనలో భాగంగా ఇప్పటికే నగరానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేరుకున్నారు. కేంద్ర సమాచార కమిషనర్లు, జైళ్ల శాఖకు సంబంధించి ఆయా రాష్ట్రాల అధికారులు విశాఖకు చేరుకున్నారు. రాజధానులెన్నింటికో రాదారిగా.. ఉన్న విశాఖపట్నంని పరిపాలన రాజధానిగా మార్చాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పం.. సిద్ధించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. చోదక శక్తి కేంద్రాలుగా మారుతున్న ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల జాబితాలో అగ్రభాగంలో ఉన్న విశాఖపట్నంలో ఈ ఏడాది మొదట్లో నిర్వహించిన అంతర్జాతీయ ఐటీ సదస్సు, గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, జీ20 సన్నాహక సదస్సులు సూపర్ సక్సెస్ అయ్యాయి. హైదరాబాద్‌ని మించి అభివృద్ధి చేసే అవకాశాలున్నప్పటికీ గత పాలకులు విశాఖను ఒక నగరంగానే గుర్తించి విస్మరించడంతో అనుకున్న మేర అభివృద్ధి చెందలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం విశాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. నగరానికి కొత్త ఇమేజ్ తీసుకొచ్చేందుకు ఆలోచనలు కార్యరూపం దాల్చేలా అడుగులు వేశారు. ఈ విజయాల పరంపరలో భాగంగా జాతీయ స్థాయి సదస్సులకు వేదికని గుర్తించే సమయంలో అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు ముందుగా విశాఖ పేరే గుర్తొస్తోంది. అందుకే శనివారం నుంచి ఈ నెల 12 వరకూ సదస్సులతో నగరంలో సందడి వాతావరణం కనబడనుంది.

సమాచార సదస్సుతో మొదలై..

విశాఖ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఉన్న సమాచార కమిషనర్ల సదస్సు శనివారం మొదలవ్వనుంది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్స్ ఇన్ ఇండియా(ఎన్ఎఫ్ఐసీఐ) 28వ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశంతో పాటు 12వ సర్వ సభ్య సమావేశాల్ని రెండు రోజుల పాటు నిర్వహించనుంది. ఏపీ సమాచార కమిషన్(ఏపీఐసీ) ఈ సమావేశాలకు ఆతిథ్యమిస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ సమావేశాల నిర్వహణకు ఆర్థిక వనరుల్ని సమకూర్చింది. కేంద్ర సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్‌వైకే సిన్హా ఫెడరేషన్‌లో సభ్యులైన వివిధ రాష్ట్రాల సమాచార కమిషన్‌ల చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు ఇప్పటికే విశాఖ నగరానికి చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయ 87,88,89,90ల సంయుక్త స్నాతకోత్సవం జరగనుంది. ముఖ్య అతిథిగా జి.ఎం.ఆర్ సంస్థల అధినేత, జీఎం రావు హాజరుకానున్నారు. అదేవిధంగా ఈ నెల 11,12 తేదీల్లో జైళ్ల శాఖ ఎనిమిదో జాతీయ సదస్సుకు విశాఖ నగరం ఆతిథ్యమిస్తోంది. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్, ఏపీ జైళ్ల శాఖ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలో పలు కేంద్ర కారాగారాలు, సబ్ జైళ్ల నుంచి విశాఖపట్నం కేంద్ర కారాగానికి చేరుకొన్నారు. ఈ సదస్సులన్నింటినీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా 5 రోజుల పాటు గవర్నర్ పర్యటించేందుకు ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. వివిధ రాష్ట్రాల సమాచార కమిషనర్లు, జైళ్ల శాఖ అధికారుల రాకతో నగరం ప్రముఖులతో నిండిపోయింది.

విమ్స్‌లో సీబీఆర్ఎన్ సెంటర్



విమ్స్‌లో ఇన్ పేషెంట్‌తో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

ఆరిలోవ: విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్)లో కెమికల్ బయోలాజికల్ రేడియోలజికల్ న్యూక్లియర్(సీబీఆర్ఎన్) సెంటర్‌ను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. శుక్రవారం సాయంత్రం విమ్స్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. వైద్యాధికారులతో కలిసి ఆమె ఇక్కడ పలు విభాగాలు పరిశీలించారు. ఇన్‌పేషెంట్ వార్డులు, ఐసీయూల్లో పేషెంట్లను పలకరించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొన్నారు. అనంతరం ఆమె రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణబాబు, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధరరెడ్డి, డీఎంఈ నర్సింహం, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు. వైద్యాధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విమ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 10 సీబీఆర్ఎన్‌లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. వాటిలో ఒక సెంటర్‌ను మన రాష్ట్రంలో విమ్స్‌లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. విమ్స్‌లో డయాగ్నస్టిక్ సెంటర్, ఆయుష్, ఔషధ నియంత్రణ విభాగం నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు.

స్థాయీ సంఘంలో అన్నింటికీ ఆమోదం



మాట్లాడుతున్న మేయర్ హరి వెంకటకుమారి

డాబాగార్డెన్స్: జీవీఎంసీ స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్,మేయర్ హరి వెంకటకుమారి అధ్యక్షతన నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో రూపొందించిన 22 అంశాలు, 7 టేబుల్ అంశాలు సభ్యులు ఆమోదం తెలిపారని స్థాయీ సంఘం చైర్‌పర్సన్ తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.6 కోట్ల 60 లక్షల పనులు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి రూ.కోటి 19 లక్షల పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని, అలాగే రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు పొడిగింపులతో పాటు తదితర అంశాలు ఆమోదించారన్నారు. సమావేశంలో స్థాయి సభ్యులతో పాటు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, డీసీ (రెవెన్యూ) ఫణిరామ్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, విజయలక్ష్మి, ఎస్‌వీ రమణ, పర్యవేక్షక ఇంజనీర్ ప్రసాదబాబు, కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషి, చిరంజీవి, ఎం శ్రీనివాస్, మత్స్యరాజు, ఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు అనూహ్య స్పందన

- మొట్టమొదటి సారిగా జిల్లా అధికారులతో ఆనందపురంలో నిర్వహణ
- వినతులు స్వీకరించిన జేసీ విశ్వనాథన్



జేసీ విశ్వనాథన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సర్పంచ్‌లు

ఆనందపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ మేరకు మండలంలో వివిధ పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు తరలివచ్చి వినతులు సమర్పించారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో కేవలం మండల స్థాయి అధికారులే పాల్గొనడంతో సమస్యలు పరిష్కారానికి కొంత సమయం పడుతోంది. దీంతో నెలకొకసారి కలెక్టర్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మండల స్థాయిలో కార్యక్రమం నిర్వహిస్తే చాలా సమస్యలకు వెంటనే పరిష్కారాలు దొరికే అవకాశం ఉండడంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు పలు సమస్యలకు వేదిక వద్దే పరిష్కారం లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ సమస్యల పై 33 వినతులు అందాయి. జేసీ విశ్వనాథన్, ఆర్డీవో భాస్కరరెడ్డి, సీఈవో, డీఈవో చంద్రకళ, డీఆర్‌డీఏ పీడీ శోభారాణి తదితర జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో పాటు తహసీల్దారు లోకవరపు రామారావు, ఎంపీడీవో లవరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు పాల్గొన్నారు.

ఏయూ స్నాతకోత్సవానికి వేళాయె

- తొలిసారిగా ఏయూకు గవర్నర్
- చాన్సలర్ హోదాలో హాజరు
- నేటి మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం



స్నాతకోత్సవ మందిరం

ఏయూక్యాంపస్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్నాతకోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగేళ్లకు కలిపి నిర్వహిస్తున్న సంయుక్త స్నాతకోత్సవంలో సైన్స్–పరిశ్రమల రంగంలో అవంతి ఫీడ్స్ ఎం.డి. అల్లూరి ఇంద్రకుమార్‌కు, సాహిత్య రంగంలో ఎస్‌వీ యూనివర్సిటీ పూర్వ వీసీ కొలకలూరి ఇనాక్‌లకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేస్తున్నారు.

ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. స్నాతకోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. డాక్టరేట్ డిగ్రీలు, మెడల్స్ తీసుకునే వారికి ప్రత్యేకమైన సీటింగ్ ఏర్పాటు చేశారు. వారికి కేటయించిన నంబర్లలో మాత్రమే వారు కూర్చోవాల్సి ఉంటుంది. వీరితో పాటు వచ్చే కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాట్లు చేశారు. ప్రతీ 20 సీట్లకు ఒక వలంటీర్ సమన్వయం చేయనున్నారు. ఉదయం 10 గంటలనుంచి వీరిని ప్రాంగణంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఎవ్వరినీ లోపలికి అనుమతించరు.


690 మందికి పీహెచ్‌డీలు

స్నాతకోత్సవంలో 690 మంది పీహెచ్‌డీలు, 600 మంది వరకు మెడల్స్, ప్రైజ్‌లను తీసుకోనున్నారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు తీసుకునే వారికి అసెంబ్లీ మందిరం వద్ద గౌన్‌లు అందుబాటులో ఉంచుతున్నారు. స్నాతకోత్సవం వీక్షించే వారికి అసెంబ్లీ మందిరంలో ప్రత్యేకంగా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. స్నాతకోత్సవాన్ని పూర్తిగా యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన భద్రతా సిబ్బంది

గవర్నర్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నం స్నాతకోత్సవ మందిరాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.గవర్నర్ ప్రయాణించే వాహనాలతో కూడిన కాన్వాయ్ స్నాతకోత్సవ మందిరానికి వచ్చింది. గవర్నర్ సుమారు రెండు గంటల సమయం ఏయూలో గడపనున్నారు. గవర్నర్ కోసం వేదికకు ఎడమవైపున గ్రీన్‌రూం ఏర్పాటు చేశారు.

కొలకలూరి ఇనాక్



విద్యావేత్తగా, రచయితగా, సామాజిక వేత్తగా, పరిపాలనాదక్షుడిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ సుపరిచితులు. పేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన తమ మేధస్సుతో ఉన్నతంగా ఎదిగారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆయన సేవలు అందించారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా వేజెండ్ల. 1939 జూలై 1న ఆయన జన్మించారు. దాదాపు 42 ఏళ్లకు పైగా ఆయన బోధన రంగంలో ఉన్నారు. ఆయన 10 మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టులను, 10 మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టులను చేశారు. ఆయన మార్గదర్శకంలో 24 మంది డాక్టరేట్‌లు స్వీకరించగా, 18 మంది ఎంఫిల్ పూర్తి చేశారు. ఇప్పటికే 200కిపైగా పరిశోధన పత్రాలను వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా సాహితీ రంగానికి ఎనలేని సేవలు అందించారు.

అల్లూరి ఇంద్రకుమార్



అవంతి ఫీడ్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా అల్లూరి ఇంద్రకుమార్ ఉన్నారు. ఆక్వాకల్చర్ రంగంలో ఈ సంస్థ పని చేస్తోంది. 30 ఏళ్లుగా ష్రింప్ ఫీడ్ మ్యానుఫాక్చరింగ్, హేచరీస్, ఫామ్స్, ప్రోసెసింగ్ రంగంలో ఈ సంస్థ పనిచేస్తోంది.భారత దేశంలో ష్రింప్ కల్చర్ ఇండస్ట్రీతో అల్లూరి ఇంద్రకుమార్‌కు అనుబంధం ఉంది. గతంలో మోస్ట్ ట్రస్టెడ్ సీఈవోగా, బెస్ట్ వాల్యూ క్రియేటర్‌గా అవార్డులు అందుకున్నారు. సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, సీఆర్ రెడ్డి విద్య సంస్థలు, ఏబీఏ పీఆర్ఆర్ కళాశాలల చైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్‌గా సేవలు అందించారు. పదుల సంఖ్యలో జాతీయ స్థాయిలో అవార్డులను అందుకున్నారు.

దేహదారుఢ్య పరీక్షలకు 215 మంది గైర్హాజరు



అభ్యర్థికి ఛాతి కొలత తీస్తున్న పోలీస్ సిబ్బంది

ఆరిలోవ: విశాఖ రేంజ్ పరిధిలో సబ్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలు కోసం జరుగుతున్న దేహదారుఢ్య పరీక్షలకు శుక్రవారం 215 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. కైలాసగిరి ఏఆర్ పోలీస్ మైదానంలో శుక్రవారం పరీక్షకు 816 మందికి హాల్ టికెట్లు పంపగా వారిలో 601 మంది అభ్యర్థులు హాజరయ్యారని రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ తెలిపారు. వారికి ఛాతి, ఎత్తు కొతలు, సర్టిఫికెట్లు పరిశీలించిన అనంతరం పరుగు, లాంగ్ జంప్ నిర్వహించారు.

11 నుంచి జైళ్లశాఖ జాతీయ సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఐజీ శ్రీనివాసరావు

ఆరిలోవ : జైళ్ల శాఖ ఎనిమిదో జాతీయ సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్, ఏపీ జైళ్ల శాఖ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నాయి. ఈనెల 11, 12 తేదీల్లో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో పలు కేంద్ర కారాగారాలు, సబ్ జైళ్ల నుంచి విశాఖపట్నం కేంద్ర కారాగానికి చేరుకొన్నారు. శుక్రవారం ఈ కారాగారాన్ని సందర్శించిన రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఇండ్ల శ్రీనివాసరావు ఆయా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించడానికి సలహాలు సూచనలు చేశారు. సుమారు 50 మందితో నిర్వహించిన ఈ సమావేశంలో అధికారులకు జాతీయ సదస్సు నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఎవరు ఏఏ పనులు చేపట్టాలో గ్రూపులుగా విభజించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జైళ్ల శాఖ ఎనిమిదో జాతీయ సదస్సు విశాఖలో రుషికొండ దరి సాయిప్రియ రిసార్ట్స్‌లో రెండు రోజులు పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జైళ్ల శాఖ డీజీ స్థాయి ఉన్నతాధికారులు ఉమారు 140 మంది వరకు పాల్గొంటారన్నారు. వారందరికీ సాయిప్రియ రిసార్ట్స్‌తో పాటు దీనికి అందుబాటులో ఉన్న వైజాగ్ కన్వెన్షన్‌లో వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్ర హోంశాఖ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా, రాష్ట్ర హోం శాఖామంత్రి తానేటి వనిత హాజరుకానున్నారన్నారు. ముగింపు సదస్సుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ జైళ్లకు చెందిన 50 మంది అధికారులను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సదస్సులో జైళ్ల శాఖలో గడిచిన 75 ఏళ్లలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకొన్నాయి, ఎలాంటి అభివృద్ధి జరిగింది, ప్రస్తుతం లాంటి అభివృద్ధి చేయాలి అన్న అంశాలపై చర్చ జరగనుందన్నారు. దీంతో పాటు ముఖ్యంగా టెక్నాలజీ ఇన్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్, స్టేటస్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఇన్ ప్రిజన్స్ ఇన్ ఇండియా, మోడల్ ప్రిజన్స్ లెజిస్లేషన్, డీప్ అడిషన్ ఆఫ్ ప్రిజనర్స్, ఓవర్ ప్రిజన్స్, అల్టర్నేటివ్స్ టు ఇన్‌కార్సనేషన్ అనే 6 అంశాలపై చర్చిస్తారన్నారు. మన రాష్ట్రంలో జాతీయ సదస్సు నిర్వహించడం ఇది రెండో సారని ఐజీ తెలిపారు.

సదస్సులో ప్రదర్శనలు

జాతీయ సదస్సులో రెండు రోజులు పాటు జైళ్ల ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు ఐజీ ఇండ్ల శ్రీనివాసరావు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో కేంద్ర కారాగారాలలో తయారయ్యే అన్ని రకాల ఉత్పత్తులు, జైళ్లకు సంబంధించిన ఫొటో ప్రదర్శన, అరకు కాఫీ ఉత్పత్తులు ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రేపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి రాక

దొండపర్తి: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా ఆదివారం సాయంత్రం 5.10కు ఢిల్లీ నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి 6.20కి సాయిప్రియా బీచ్ రిసార్ట్స్‌కు వెళతారు. మరుసటి రోజు 11వ తేదీ ఉదయం 10 గంటలకు రిసార్ట్స్‌లో ఉన్న కన్వెన్షన్ హాల్ జరిగే అన్ని రాష్ట్రాల జైళ్ల శాఖ ఉన్నతాధికారులతో జరిగే 8వ జాతీయ సదస్సులో పాల్గొంటారు. సాయంత్రం 5.45 గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీకి పయనమవుతారు.



టౌన్ ప్లానింగ్‌లో బదిలీలు

దాబాగార్డెన్స్: జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగంలో బదిలీలు జరిగాయి. ఇటీవలే ఇదే విభాగం నుంచి నలుగురు అధికారులు పదోన్నతులు పొంది బదిలీ కాగా.. వారిలో ముగ్గురిని రిలీవ్ చేశారు. ఏసీపీలుగా పదోన్నతి పొంది విశాఖ వచ్చిన ఇద్దరు అధికారులకు వివిధ జోన్ల బాధ్యతలు అప్పగించారు. జోన్-1 భీమిలిలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న దావాలా శ్రీనివాస్‌ను అదే స్థానంలో కొనసాగించారు. జోన్-2 మధురవాడ ఏసీపీగా శాస్త్రి, జోన్-3 ఆశీల్‌మెట్ట ఏసీపీగా సీహెచ్ రఘునాథరావును నియమించారు. జోన్-4 ఏసీపీగా వినయ్‌ప్రసాద్‌ను యథావిధిగా కొనసాగించారు. జోన్-5 జ్ఞానాపురం ఏసీపీగా రామకృష్ణ, ఇటీవల పదోన్నతి పొందిన శ్రీలక్ష్మిని జోన్-6 గాజువాకకు ఏసీపీగా, నందిగామ నుంచి బదిలీపై వచ్చిన కె.ఝాన్సీని జోన్-7 అనకాపల్లి ఏసీపీగా నియమించారు. జోన్-8 పెందుర్తి ఏసీపీగా ఉన్న కె.జయరామ్ విశాఖపట్నం ఆర్జేడీగా బదిలీ అయినప్పటికీ.. బీఆర్‌టీఎస్ రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆయన్ని రిలీవ్ చేయలేదు. బొబ్బిలి నుంచి పదోన్నతిపై ఏసీపీగా వచ్చిన ఎస్.వెంకటేశ్వరరావును అడ్వర్టైజ్‌మెంట్ ఏసీపీగా నియమించారు. ఇదిలా ఉండగా డీసీపీలకు కూడా జోన్ బాధ్యతలు మార్పు చేస్తారని సమాచారం. ప్రస్తుతం జోన్-1 నుంచి జోన్-4 వరకు డీసీపీగా నరేంద్రనాథ్ రెడ్డి, జోన్-5 నుంచి జోన్-8 వరకు డీసీపీగా పద్మజ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరిద్దరికీ చెరో రెండు జోన్లు తప్పించి ఇటీవల సిటీ ప్లానర్‌గా పదోన్నతి పొంది జీవీఎంసీలో బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీదొరకు నాలుగు జోన్ల డీసీపీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి డిప్యూటీ డైరెక్టర్ల హోదాతో పదోన్నతి పొందిన కె.వెంకటేశ్వరరావును వీఎంఆర్‌డీఏకు ప్లానింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేయడంతో.. ఆయన్ని జీవీఎంసీ నుంచి రిలీవ్ చేశారు. గాజువాక ఏసీపీగా పనిచేస్తున్న సంపూర్ణ మహాపాత్రను ముందుగా బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి బదిలీ చేయగా.. తాజా ఉత్తర్వుల మేరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు డీసీపీగా నియమించారు. దీంతో ఆయన కూడా జీవీఎంసీ నుంచి రిలీవ్ అయ్యారు. అనకాపల్లి ఏసీపీగా పనిచేస్తున్న అరుణవల్లి రాజమండ్రి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌గా బదిలీ కాగా.. ఆమెను కూడా జీవీఎంసీ నుంచి రిలీవ్ చేశారు.

ప్రతీ పాఠశాలలో ఎకో క్లబ్‌లు

ఎకో ఇండియా అదనపు ప్రధాన కార్యదర్శి దీపా ఝా



కో-ఆర్డినేటర్లకు జ్ఞాపికలు బహూకరిస్తున్న ఎకో ఇండియా జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి దీపా ఝా

సీతంపేట: విద్యావ్యవస్థలో ఎకో క్లబ్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రతీ విద్యార్థికి అవగాహన ఏర్పడుతుందని ఎకో ఇండియా జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి దీపా ఝా అన్నారు. ఎకో ఇండియా, నేషనల్ గ్రీన్ కోర్ సంయుక్తంగా పౌర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ సదస్సులో శుక్రవారం ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులతో ఎకో క్లబ్ స్థాపించి, ప్రతీ విద్యార్థి పర్యావరణ హితంగా జీవించేలా కృషి చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో పర్యావరణం, జీవవైవిధ్య పరిరక్షణ, ప్రకృతి వనరులు కాపాడుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు కో- ఆర్డినేటర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. నేషనల్ గ్రీన్‌కోర్ ఏపీ సమన్వయకర్త నీలకంఠం మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎకో క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్లబ్‌లు గాలి, నీరు, వ్యర్థాల నిర్వహణ, శక్తి నిర్వహణ, జీవ వైవిధ్య పరిరక్షణ అంశాలపై పని చేస్తున్నాయన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన కో-ఆర్డినేటర్లకు అతిథుల చేతులమీదుగా జ్ఞాపికలు బహూకరించారు. విద్యాశాఖ ఆర్జేడీ జ్యోతి కుమారి, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గౌరీశంకర్, జిల్లా సైన్స్ అధికారి కె.ప్రసాద్, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

Vehicle for Sale

Vehicle No.	Make	Model
AP31TH-7388	MAHINDRA BOLERO	2015
AP39UD3418	MAHINDRA ALFA	2022
AP39W-4175	HYUNDAI XCENT	2019
Cont. 9989500951		
AP39W9696	TATA ACE GOLD	2018
Cont. 9989091814		
AP35Y-0984	EICHER 380	2016
Cont. 9959223105		
AP39U7374	EICHER PRO	2019
Cont. 9849981250		

SHRIRAM FINANCE LTD

వైభవంగా వరలక్ష్మీవ్రతం



భక్తులకు కనకమహాలక్ష్మి అమ్మవారి వెండి ప్రతిమలు అందజేస్తున్న ఈవో శిరీష



లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



కన్యకాపరమేశ్వరికి అభిషేకం చేస్తున్న భక్తురాలు



సింహగిరిపై సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు

లక్ష్మీదేవి నామస్మరణతో హోరెత్తిన సింహగిరి

సింహాచలం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సింహగిరిపై శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం జరిగిన వరలక్ష్మీ వ్రతాల్లో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. సింహగిరిపై యాత్రికసదన్‌లో భారీ వేదికను ఏర్పాటు చేసి లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేశారు. అర్చకులు విష్వక్సేణపూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, కలశారాధన, అష్టోత్తర కుంకుమ పూజలను విశేషంగా నిర్వహించారు. మహిళలందరిచేత లక్ష్మీదేవి నామాలను పఠింపజేస్తూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరింపజేశారు. శ్రావణ మంగళ గౌరీదేవి వ్రత కథను వివరించారు. పూజలో పాల్గొన్న మహిళలందరికీ దేవస్థానం ఉచితంగా పూజా సామగ్రి, ప్రసాదం, రవికెలు అందజేసింది. కొండదిగువ నుంచి సింహగిరిపైకి ఉచితంగా దేవస్థానం బస్సులో ప్రయాణం కల్పించారు. వ్రతం అనంతరం స్వామిదర్శనం కల్పించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేశారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, వేదపండితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఏడీసీ కె.రామచంద్రమోహన్, ఈవో త్రినాథరావు, డీసీ సుజాత పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో..

దాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దేవస్థానంలో చివరి శుక్రవారం లక్ష్మీ పూజలు ఘనంగా జరిగాయి. వేద మంత్రాలు, నాదస్వర సుస్వరాల నడుమ ఉదయం 8 గంటలకు నిర్వహించిన పూజలో 259 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. మరో ఆరుగురు భక్తుల పేరిట పూజలు నిర్వహించి ప్రసాదం పంపారు. ఇద్దరు భక్తులకు లక్కీడీప్ ద్వారా అమ్మవారి వెండి ప్రతిమలను ఈవో శిరీష చేతుల మీదుగా మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు అందజేశారు. సామూహిక శ్రావణలక్ష్మీ పూజల్లో 110 మంది, క్షీరాభిషేక సేవలో 12 మంది ఉభయదాతలు, అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో 26 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రజిత వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

కురుపాం మార్కెట్ సమీపంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శుక్రవారం రజిత వస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌కు వేకువజాము 5 గంటలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం 108 స్వర్ణ పుష్పాలను ప్రత్యేకంగా నివేదించారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక లలితాసహస్రనామ పారాయణం చేశారు. ఆరిశెట్టి దినకర్, గ్రంథి రామకృష్ణారావు, దేవస్థాన పురోహితుడు ఆర్‌బీబీ కుమార్‌శర్మ, సుగ్గు శివకుమార్, వేదా కవిత, కొత్తా సాహిత్య, కుంచం సత్యవతి పాల్గొన్నారు.

'ఉట్టి'పడిన ఉత్సవం

శ్రీకృష్ణాలంకారంలో దర్శనమిచ్చిన అప్పన్న



ఉట్టిని అందుకుంటున్న యాదవుడు

సింహాచలం: వరాహ లక్ష్మీనసింహస్వామి శుక్రవారం శ్రీకష్ణాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. సింహగిరిపై జరుగుతున్న శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సాయంత్రం ఉట్ల సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాన్ని కనులారా తిలకించారు. ఆనంద డోలికల్లో మునిగితేలారు. సాయంత్రం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామికి శ్రీకష్ణాలంకారం చేసి శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకిలో అధిష్ఠింపజేశారు. తొలుత ఆలయ బేడా తిరువీధి నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను రాజగోపురంలో వేంజేపచేశారు. ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసరావు తాడు లాగగా యాదవులు ఉట్టిని అందుకున్నారు. అనంతరం స్వామికి విశేషంగా హారతులిచ్చారు. భక్తులకు తీర్థం, వెన్న ప్రసాదాన్ని అందజేశారు. తర్వాత సింహగిరి మాడ వీధుల్లో స్వామికి తిరువీధి నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రేమ పేరిట ఆర్మీ జవాన్ మోసం

- బాధితురాలు వరసకు మరదలు
- కేసు నమోదు చేసిన పోలీసులు



ప్రభాకర్‌తో ప్రిన్సీ(ఫైల్)

అక్కిరెడ్డిపాలెం: ఓ ఆర్మీ జవాన్ ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మరదలను నమ్మించి మోసం చేశాడు. దీంతో ఆమె గాజువాక పోలీసులను ఆశ్రయించింది. సీఐ ఎల్.భాస్కరరావు, యువతి తెలిపిన వివరాలివీ.. గాజువాక హిమాచల్‌నగర్‌కు చెందిన కండవల్లి ప్రిన్సీ తణుకులో 2020లో పాలిటెక్నిక్ (మెకానికల్) చదివింది. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కలకు చెందిన దుడ్డి ప్రభాకర్ నాగ్‌పూర్‌లో ఆర్మీ జవాన్‌గా పనిచేసేవాడు. ఆ సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. మేనత్త కొడుకు అని తెలియడంతో చనువుగా ఉండేది. అతను తరచుగా ఆమెకు ఫోన్లు చేసేవాడు. ఈ క్రమంలో వారి మధ్య ప్రేమ చిగురించింది. 'నేను ఉద్యోగం చేస్తున్నాను. ఇద్దరు వరసయిన వాళ్లం.. నిన్ను పెళ్లి చేసుకుంటా..' అని ఆమెను నమ్మించాడు. అలా కొన్నాళ్లు కాలక్షేపం చేశాడు. ఈ క్రమంలో హైదరాబాద్ తీసుకెళ్లి కొన్ని రోజులు ఒకే ఇంట్లో నివాసం ఉన్నారు. కోరికలు తీర్చుకుని క్రమంగా ఆమెను దూరం పెట్టాడు. దీంతో అనుమానం వచ్చిన ఆమె పెళ్లి చేసుకోమని ప్రభాకర్‌ను నిలదీసింది. దీంతో అతను ముఖం చాటేశాడు. ఈ క్రమంలో యువతి అనారోగ్యం పాలైంది. వీరి వ్యవహారం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో వారు ఆందోళనకు గురయ్యారు. తర్వాత జవాన్ తల్లిదండ్రులతో పెళ్లి విషయం మాట్లాడగా.. వారు పెళ్లికి నిరాకరించారు. దీంతో తనకు న్యాయం చేయాలని ఆమె నెల రోజుల కిందట గాజువాక పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు ప్రభాకర్‌ను స్టేషన్‌కు పిలిచి పంపేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కాగా.. గురువారం ప్రభాకర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ ఎల్.భాస్కరరావు తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పీఎంపాలెం: ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పీఎంపాలెం సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలివీ.. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం కరకంనకు చెందిన మీసాల శ్రీనివాస్ స్థానికంగా ఉన్న స్టీల్ సామగ్రి తయారు చేసే ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. అతనికి భార్య శాంతమ్మ, కుమార్తె రమ్య(16) ఉన్నారు. బోయపాలెం ఎస్ఆర్ఐ జూనియర్ కళాశాలలో రమ్య హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆమెతో పాటు మేనత్త కూతురు కూడా అదే కాలేజీలో చదువుతోంది. ఇటీవల కళాశాలకు సెలవులు కావడంతో స్వగ్రామం వెళ్లి నాలుగు రోజుల కిందట వచ్చింది. మిగతా విద్యార్థుల కంటే చదువులో వెనుకబడింది. ఈ విషయమై మదనపడేది. శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తోటి విద్యార్థులు స్టడీ అవర్ కోసం వెళ్లగా.. కడుపు నొప్పిగా ఉందని చెప్పి రమ్య గదిలోనే ఉండిపోయింది. స్టడీ అవర్ ముగిసిన తర్వాత విద్యార్థులు తిరిగి గదికి చేరుకున్నారు. అప్పటికే ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇది చూసిన విద్యార్థులు భయాందోళనకు గురై కళాశాల యాజమాన్యానికి తెలియజేశారు. వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

లైంగిక దాడికి యత్నించిన యువకుడికి జైలు

విశాఖ లీగల్: ఓ విద్యార్థినిపై లైంగిక దాడికి యత్నించిన యువకుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.3000 జరిమానా విధిస్తూ నగరంలోని పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జి.ఆనందిని శుక్రవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలలు సాధారణ శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆ తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలివీ.. నిందితుడు పలికిల శివకుమార్(23) మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి కొత్తరేసపువానిపాలెం నివాసి. పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. 2015 మార్చి 9న సాయంత్రం నాలుగున్నర సమయంలో తన నివాసానికి సమీపంలో ఓ ఇంట్లో నిద్రిస్తున్న విద్యార్థినిపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చే సమయానికి నిందితుడు పరారయ్యాడు. బాలిక సోదరుడు శంకర్ ఫిర్యాదు మేరకు మూడవ పట్టణ పోలీసులు నిందితులపై ఐపీసీ 351, 354, పోక్సో చట్టం సెక్షన్ 8 కింద కేసు నమోదు చేశారు. అప్పటి పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాలు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

శ్రీకాకుళం జిల్లా వాసి దుర్మరణం



రాంబాబు (ఫైల్)

గోపాలపట్నం: పీఎఫ్ పని మీద శ్రీకాకుళం జిల్లా నుంచి విశాఖ వచ్చిన ఓ యువకుడిని కారు రూపంలో మృత్యువు కాటేసింది. ఎన్ఏడీ సమీపంలోని కాకానినగర్ జాతీయ రహదారిపై పంజాబీ దాబా వద్ద గురువారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలివీ.. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం గోవిందపురానికి చెందిన పందిరి రాంబాబు(28) నరసన్నపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. పీఎఫ్ కార్యాలయంలో పని ఉండడంతో అతని స్నేహితుడు పెద్దిని మన్మథతో కలిసి గురువారం రాత్రి విశాఖ వచ్చారు. బుచ్చిరాజుపాలెం రెడ్డి వీధికి చెందిన అతని స్నేహితుడు సురేష్ ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో వీరి ముగ్గురూ బైక్‌పై పంజాబీ దాబాకు భోజనానికి వెళ్లారు. ఈ క్రమంలో బైక్‌ను రహదారిపై నుంచి ఎడమ వైపు తిప్పుతున్న సమయంలో వెనుకనే వస్తున్న కారు వీరిని ఢీకొట్టింది. ఈ ఘటనలో రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్, మన్మథకు గాయాలయ్యాయి. రాంబాబుకు తండ్రి, అన్నయ్య ఉన్నారు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైల్వేస్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

- ఒకరి నుంచి 80 గ్రాముల బంగారం స్వాధీనం
- గంజాయితో మరో ఇద్దరు అరెస్ట్

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ ధనుంజయనాయుడు నేతృత్వంలో పలు బృందాలు నిరంతరం తనిఖీలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం 8వ నంబర్ ప్లాట్‌ఫాంపై రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన సంజయ్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. జీఆర్పీ ఎస్ఐ బి.అప్పలనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది కేరళ రాష్ట్రం కొచ్చికి చెందిన ఫరూక్(26), మహ్మద్ సఫవన్(20) బ్యాగులను తనిఖీ చేయగా.. గంజాయి బయటపడింది. వీరి నుంచి 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జీఆర్పీ ఎస్ఐ వి.బాలాజీరావు, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ పాలకమండలి సభ్యురాలిగా పేడాడ



మద్దిపాలెం: శ్రీకాకుళంలోని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలిగా వైఎస్సార్ సీపీ సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జీవీఎంసీ 51వ వార్డులోని ఆమె నివాసంలో పలువురు రమణికుమారిని కలిసి అభినందించారు.

పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీ స్థలానికి పన్ను మినహాయింపు

దాబాగార్డెన్స్: జీవీఎంసీ జోన్-2 పరిధి చినగదిలి సర్వే నంబర్ 72/11, 83/5, సర్వే నంబర్ 6పీలో పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీ కేటాయించిన రెండెకరాల భూమికి ఖాళీ ఆస్తి పన్నును మినహాయించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సమావేశంలో చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన సభ్యులు ఈ అంశంపై నిర్ణయం తీసుకున్నారు. స్పోర్ట్స్ స్కూల్, క్రీడలను ప్రోత్సహించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ సింధుకు రెండు ఎకరాలు కేటాయిస్తూ జీవో 134ను జారీ చేసిన సంగతి తెలిసిందే. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆ భూమిని స్వాధీనం చేసుకుని అకాడమీకి అప్పగించారు. ఆ స్థలానికి ఇప్పటివరకు ఖాళీ ఆస్తి పన్ను రూ.82,46,790 బకాయి ఉంది. ఈ మేరకు ఆ స్థలానికి ఖాళీస్థలం పన్ను మినహాయింపు కోరుతూ పి.వి.సింధు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆ స్థలానికి వీఎల్‌టీని మాఫీ చేయాలని ముఖ్యమంత్రిని కలిసి విన్నవించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు భవనం పూర్తయ్యే వరకు ఖాళీస్థలం పన్నును మినహాయిస్తూ జీవీఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఉన్న బకాయిని మినహాయిస్తూ స్థాయీ సంఘం నిర్ణయం తీసుకుంది.

10న పవర్‌లిఫ్టింగ్ పోటీలు

విశాఖ స్పోర్ట్స్: జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఈ నెల 10వ తేదీన పూర్ణామార్కెట్ దరి శ్రీ విజయాంధ్ర వ్యాయామ మండలిలో జరగనున్నాయి. జూనియర్, సీనియర్, మాస్టర్స్‌కు మెన్, వుమెన్‌లో పవర్‌లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి ప్రభాకరరావు తెలిపారు. జనన ధ్రువీకరణ పత్రం తెచ్చిన వారికి ఉదయం 8 గంటల నుంచి వేదిక వద్ద బరువు చూస్తారు. 23 ఏళ్లలోపు జూనియర్స్‌కు 53 నుంచి 83+కేజీల వరకు, సీనియర్స్‌కు 59 నుంచి 93+కేజీల వరకు ఆరు కేటగిరీల్లో పోటీలు జరగనున్నాయి. మాస్టర్స్‌కు 59 నుంచి 83+కేజీల వరకు నాలుగు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తామని ప్రభాకరరావు తెలిపారు.

13,14 తేదీల్లో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా జట్లు ఎంపిక

విశాఖ విద్య: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 13,14 తేదీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి క్రీడా జట్లు ఎంపిక చేస్తున్నట్లు ఆర్ఐవో రాయల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఉదయం 10గంటలకు టెన్నీకాయిట్, కబడ్డీ, బాల్ బాడ్మింటన్, 14న వాలీబాల్, త్రో బాల్‌కు ఎంపికలు ఉంటాయన్నారు. చోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్-19 క్రీడా జట్లు ఎంపిక కోసం 01-01-2005 తరువాత జన్మించిన వారు అర్హులని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి. రాంబాబు తెలిపారు. ఆయా కాలేజీల నుంచి ఆసక్తి ఉన్న విద్యార్థులను చోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా మైదానంకు తీసుకొచ్చేలా ఫిజికల్ డైరక్టర్లు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

FLATS FOR SALE
new 1350 sft WEST facing only @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA
9849999393, 9550255999

Real Estate

FLAT FOR SALE
- New Flats : 1050 Sft Ready to Occupy. షీలానగర్ అయ్యప్పస్వామి గుడి - NH-16 దగ్గరలో వాక్‌బుల్ Distance. ఫోన్: 63027 30218 [V- 4032]
- 860 Sft. 2 BHK 36 Lakhs only 2 BHK N/S Facings, Ready to move, Limited Flat only, Sheelanagar, New Flats. V.A.Raju Builder. Ph: 99121 91361, 73306 75464 [V- 2693]
- Ready to occupy 1700Sft 3BHK Deluxe Flat Back Side of Sankethika College, Sri Surya tulasi Nagar, P.M.Palem, 9059796498, 7013862320 [G-7546]
- Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]
- Sale - 3BHK Flat Duplex Pent House, Sea Facing, Total Area - 2250 Sqft. Beach Road. Ph No. 9542352229, 9437189609 [HA-4872]

FOR SALE
- 3BHK Flats (101 North & 102 South Facing) with 1490sft in 1st Floor at Sai Harsha Residency, P.M. Palem, VSKP - for Sale. Ready for Possession. Genuine Buyers Only. Cont : 94402 08777, Brokers Excuse. [HA-25413]

PLOT FOR SALE
- 6 లక్షలకే 111 గజాలు GVMC 77 వార్డు, 120 బిట్లు గలవు. దగ్గరిలో ఇల్లులు, బస్సులు, బజారు కలవు. (మొత్తం మార్కెట్‌కి ఇవ్వబడును. స్పాట్ రిజిస్ట్రేషన్, EMI కలదు. ఫోన్: 70936 32399 [V- 794485]

www.sakshi.com

VMRDA PLOTS FOR SALE
Well developed VMRDA Layout with Fully Developed Amenities & Ready to Registration. Well Connected Transport facility.
❖BODDAM ❖SABBAVARAM ❖S.KOTA ❖CHEEPURUPALLI
9908163162, 8886913344

PLOR FOR SALE
VMRDA Aprd Plots : 167, 220, 440, Sq.yds, Bank Loan Facility, Near Kottavalasa - VZM Rd - Relli & Araku Rd. Gold Star. Jn.
Rs.8,999/-, 7,999/-
93465 16388

SITE FOR SALE
- రాజులతలవలసలో N.H-16 హైవేకే అర k.m దూరంలో 32 సెంట్లు స్థలం సైట్ అమ్మబడును. ఫోన్: 78936 43252 [V- 797312]

TO - LET WANTED
- వైజాగ్‌లో 3000 ఇళ్ళు అద్దెకు కావలెను. భారతీయ నౌకాదళం సింధియా జంక్షన్ నుండి 20 కి.మీ పరిధిలో 3 నుండి 5 సం॥ లీజుపై ఇళ్ళను (1 / 2 / 3 BHK), రూ.3,500/- నుండి అద్దెకు తీసుకోవాలని భావిస్తోంది. డీలర్లు / బ్రోకర్లు / యజమానులు / RWAS అద్దెకు ఇళ్ళను లీజుకు ఇవ్వాలనుకునే వారు తమ ఆఫర్ వివరాలను enc.accommodation@gmail.com లేదా 0891-2812376కు కాల్ చేయవచ్చు. [V- 690]

Services

ASTROLOGY
- శ్రీ సాయిదుర్గా జ్యోతిష్యాలయం : 8సం॥లు స్థిరంగా ఉన్నారు. మీ ఎటువంటి సమస్యలకైనా కొద్ది రోజులలో శాశ్వత పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. ఫోన్: 77022 01190 [V-780471]

AGRI BUSINESS
- ఐరా ఆర్గానిక్స్ & క్రాఫ్ట్ హౌస్ నాణ్యమైన సహజ ఉత్పత్తులు ఓషధ రంగుల బట్టలు, బొమ్మలు లభించును. సెక్టార్-8, సత్యసాయి స్కూల్ దగ్గర, ఉషోదయ జంక్షన్. ఫోన్: 92466 27567, 78309 04646 [V- 2131]

BUSINESS OFFER
- కాయగూరలు, ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్, లస్సీ, గోలీసోడా వ్యాపారం కోసం పార్టనర్ కావలెను. పకోడి, బొబ్బట్లు ఎగ్ రోల్, వ్యాపారానికి పార్టనర్ కావలెను. ఫోన్: 95819 83210 [V-2124]

GOLD LOANS
- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]

OLD AGE HOME
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 797353]

SEPTIC TANK CLEAN
- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 93931 55552, 96765 57552 [V-2122]

Wanted

- Wanted Teachers for VIII - X (Eng, Maths, Phy, Biology, Social. Salary : 15k -20k P/F). LKG - V (Eng, Maths, Evs, Salary : 12k) Little Garden School. Town Kotharaod. Ph : 98486 97336 [V-5919]
- మా ఆఫీసు న్యూ ప్రాంచేజి ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్ /ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు నుండి ఆపైన సంపాదించే అవకాశం. Cont: 88854 86421 [G-751662]
- విశాఖపట్నం మద్దిలపాలెంలో సెక్యూరిటీ గార్డులు 75 మంది కావలెను. 8 గం॥కు రూ. 12,000/-, 12 గం॥కు 16,000/- PF & ESI ఉచిత నివాసం, సబ్సిడీపై భోజన వసతి. ✆ 70939 31732 [B-1206629]
- స్థలాన్ని బట్టి (మీరు కొనలేకపోయినా) 100 గజాల భూమిని కొనిపించడం ద్వారా గిఫ్ట్‌మనీ / హ్యాపీమనీ సంపాదించుకొనుటకు కావలసినవారు స్వయంగా సంప్రదించగలరు. శ్రీ గంధం ఫామ్‌ల్యాండ్స్‌కు EMI సదుపాయం. ఫోన్: 63001 72408 [V-2130]
- ఉచిత నైపుణ్యత శిక్షణ ఇవ్వబడును, వెల్డింగు, ఫిట్టర్ కోర్సులకు ట్రైనింగు ఇవ్వబడును. సంప్ర : 79813 36432, 83746 60705, 85559 29179 [V-797311]

CHANGE OF NAME
I, undersigned SHAIK MEHAZABI DARA BEGUM (Old Name) W/o Shaik Silar, resident of D.No. 20-65-8/1, Asipapa Street, AVN College, Chengalaraopeta, Visakhapatnam District - 530001, AP, India. Changing my name from SHAIK MEHAZABI DARA BEGUM (Old Name) to SHAIK MEHZABIDARA BEGUM (New Name). Shall hence forth i am being called as SHAIK MEHZABIDARA BEGUM (New Name) for all purposes.

- వైజాగ్ ద్వారకానగర్ 3rd లైన్, ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో మార్కెటింగ్ చేయుటకు M/F టీమ్ కావలెను. జీతం + కమీషన్ ఇవ్వబడును. ఫోన్: 94417 11030, 83095 78310 [V-11065]
- సెక్యూరిటీ గార్డులు, HR ఆఫీస్ అసిస్టెంట్, రైల్వే క్లీనింగ్, హౌస్‌కీపింగ్, పెట్రోల్‌బంక్ బాయ్స్ కావలెను. జీ : 10 నుండి 20 వేలు, రూమ్ + భోజనం. RSR. సెల్ : 77029 59468, 87904 11889 [V-1047]
- వైజాగ్, షీలానగర్, గాజువాకలో మా ప్రముఖ షాపింగ్ మాల్స్ యొక్క గోడౌన్స్ (Ware house) నందు స్టిక్కరింగ్, ప్యాకింగ్ చేయుటకు 18-35 సం॥లు గల యువతులు మాత్రమే కావలెను. ఫోన్: 97046 37370, 97051 94330 [V-26450]
- ప్రముఖ టెలికామ్ కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. విద్యార్హత : ఇంటర్ పాస్ స్మార్ట్ ఫోన్ కంపలసరి. NAD, గోపాలపట్నం ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర : 94945 18889 [V-2127]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221536]
- హైదరాబాదులో అప్తా ఎల్డర్‌కేర్‌లో ఉద్యోగ అవకాశం. M/F కేర్ టేకర్స్ కావలెను. Age 21-45 వేలు జీతం: 15 వేలు ఆపైన, భోజన వసతి ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. ఆసక్తి కలవారు సంప్ర: 81066 28388 [G-1112]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీతం 18K, హైదరాబాద్ ఫోన్.9640258899, విజయవాడ.9640648899 [HA-590]
- Wanted Male Class Incharges and Marketing Executives. Qualification Any Degree, Age Limit: 20 to 45 years. Place or Work Master Minds College, Gajuwaka, Vizag. Salary Negotiable. Contact: 80085 56073, 99898 93943 [G-4626]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి.
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం